క్లుప్తంగా

జాయింట్ డైరెక్టర్ ఆకస్మిక తనిఖీ



పశువైద్యులతో మాట్లాడుతున్న జేడీ కిషోర్

మందస: స్థానిక పశు వైద్యశాలను పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ ఎం.కిషోర్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. బ్రుసెల్లోసిస్, పీపీఆర్ వేక్సినేషన్, యానిమల్ హెల్త్ కార్డు పంపిణీ తదితర వివరాలను పశు వైద్యాధికారి డాక్టర్ దువ్వాడ శ్రీకాంత్‌ను అడిగి తెలుసుకున్నారు. మండల పురోగతిని అభినందించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ పి.చంద్రశేఖర్, వజ్రపుకొత్తూరు పశువైద్యాధికారి డాక్టర్ ఎం.పాపారావు పాల్గొన్నారు.

7న కళింగ ఆత్మీయ సమ్మేళనం

మందస: మండలంలోని మఖరజోల సమీపంలో దివంగత మజ్జి తులసీదాసు ప్రాంగణంలో ఈ నెల 7న కళింగ ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తున్నట్టు కళింగ సంక్షేమ సంఘం ప్రతినిధులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నియోజకవర్గంలోని మందస, పలాస, వజ్రపుకొత్తూరు మండలాల్లో కళింగులంతా సమ్మేళనంలో పాల్గొంటారని తెలిపారు. జిల్లా నాయకులు కూడా హాజరవుతారని, ప్రతి గ్రామంలోనూ పర్యటించి కళింగులను కార్యక్రమానికి ఆహ్వానిస్తున్నట్టు పేర్కొన్నారు.

రోడ్డు ప్రమాదానికి గురైన వృద్ధుడు మృతి

కాశీబుగ్గ: మున్సిపాలిటీ పరిధిలోని 10వ వార్డు పారసాంబ జాతీయ రహదారిపై గురువారం రాత్రి గుర్తు తెలియని వాహనం ఢీకొని గాయపడిన వృద్ధుడు పలాస ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం మరణించాడు. మృతుడు బ్రాహ్మణతర్లా గ్రామానికి చెందిన డొక్కరి కామయ్య(64)గా గుర్తించారు. కాశీబుగ్గ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

9న లోక్ అదాలత్



న్యాయవాదులతో సమీక్షిస్తున్న జడ్జి చక్రవర్తి

కాశీబుగ్గ: ఈనెల 9న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలని పలాస మండల నాయసేవాధికార సంస్థ చైర్మన్ చక్రవర్తి కోరారు. ఈ మేరకు శుక్రవారం న్యాయవాదులు, పోలీసు అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. కాశీబుగ్గ ట్రైనీ డీఎస్పీ సీహెచ్ రాధ, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పి.ఎల్.ఎస్.రాజుకుమార్, ప్రభాకర్, రవి, ఎల్‌సీహెచ్ఆర్ దేవశ్రీ, లక్ష్మి, పిండి వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

పల్లె గూటికి పండగొచ్చింది సందడి



కేట్ చేస్తున్న నటీనటులు

కాశీబుగ్గ: పలాస అన్నపూర్ణ థియేటర్ వద్ద పల్లె గూటికి పండగొచ్చింది సినిమా రిలీజ్ వేడుక శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ సినీనటుడు డాక్టర్ కుమార్ నాయక్ మాట్లాడుతూ గ్రామీణ వాతావరణం, వ్యవసాయమే ప్రధాన ఆంశంగా సాగిన ఈ చిత్రంలో తనకు అవకాశం రావడం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో హాల్ యజమాని విజయకుమార్, సినీ గేయ రచయిత కుత్తమ్ వినోద్ తదితరులు పాల్గొన్నారు.

3న దివ్యాంగుల దినోత్సవం

టెక్కలి: ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా ఈ నెల 3న టెక్కలిలో దివ్యాంగులతో కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఎన్‌పీఆర్‌డీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎ.వేణుగోపాల్ ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఉదయం 9 గంటల నుంచి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

రైతులు శాస్త్రవేత్తలుగా ఎదగాలి

కోటబొమ్మాళి: రైతులు వ్యవసాయ శాస్త్రవేత్తలుగా ఎదిగేందుకు, అధునాతన పద్ధతులపై అవగాహన పెంచుకునేందుకు ప్రభుత్వ యంత్రాంగం సహకారమందిస్తుందని టెక్కలి వ్యవసాయశాఖ ఏడీ బి.వి.తిరుమలరావు అన్నారు. శుక్రవారం వాంగ్రాడలో రైతులకు వైఎస్ఆర్ పొలంబడి నిర్వహించారు. కార్యక్రమంలో ఏఓ గోవిందరావు, వీఏఏ వి.సత్యరాజ్‌కుమార్ పాల్గొన్నారు.

రోడ్డు సమస్య పరిష్కరించాలని వినతి

సోంపేట: సోంపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానం సమీపంలో రహదారి సమస్య పరిష్కరించాలని స్థానికులు శుక్రవారం ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాస్‌ను కోరారు. అర్ధంతరంగా రహదారి నిర్మాణం నిలిచిపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని, తగు చర్యలు తీసుకోవాలని విన్నవించారు.

అప్రమత్తంగా ఉందాం.. ఆరోగ్యంగా జీవిద్దాం

హెచ్ఐవీ ఎయిడ్స్‌పై అప్రమత్తత అవసరమని, ముందు జాగ్రత్తతోనే నివారణ సాధ్యమని వక్తలు పేర్కొన్నారు. ఎయిడ్స్ డే సందర్భంగా శుక్రవారం టెక్కలి, పలాస, ఇచ్ఛాపురం నియోజకవర్గ పరిధిలో చైతన్య కార్యక్రమాలు నిర్వహించారు. ర్యాలీలు, మానవహారాలు చేపట్టి నినాదాలు చేశారు. ఆరోగ్యకరమైన జీవితమే లక్ష్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఆయా కార్యక్రమాల్లో వైద్య సిబ్బంది, ఉద్యోగులు, విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

– సాక్షి నెట్‌వర్క్



సంతబొమ్మాళి: ఎయిడ్స్ రిబ్బన్ ఆకృతిలో దండుగోపాలపురం హైస్కూల్ విద్యార్థులు



టెక్కలి: ఎయిడ్స్ ఆకృతిలో ఓక్లాండ్ విద్యార్థులు



కాశీబుగ్గ: రిబ్బన్ ఆకృతిలో ఎన్‌సీసీ క్యాడెట్లు



టెక్కలి: జిల్లా ఆసుపత్రి ఎయిడ్స్ నియంత్రణ విభాగం సిబ్బంది మానవహారం



వజ్రపుకొత్తూరు రూరల్: దోకులపాడులో అవగాహన ర్యాలీ



ఇచ్ఛాపురం రూరల్: హెచ్ఐవీ ఆకృతిలో కొళిగాం జెడ్పీ హైస్కూల్ విద్యార్థులు



ఇచ్ఛాపురం: ఈదుపురం కంద్రవార్డు పాఠశాలలో ఎయిడ్స్ రిబ్బన్ ఆకృతిలో విద్యార్థులు



కవిటి: ఎయిడ్స్ డే నినాదాలు చేస్తున్న డాక్టర్ రాంజీ, సిబ్బంది



సోంపేట: ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థుల ర్యాలీ



కాశీబుగ్గ: ర్యాలీ నిర్వహిస్తున్న డబ్బీరు భవానీ శంకర్, వైద్య సిబ్బంది



ఇచ్ఛాపురం: బస్టాండ్ కూడలిలో వైసీబీ-ప్రివెన్సన్ యూనిట్-ట్రక్కర్స్ ఆధ్వర్యంలో మానవహారం



మందస: ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో ర్యాలీ

పేదల సంక్షేమమే సీఎం జగన్ ధ్యేయం



పథకాల బుక్‌లెట్ అందిస్తున్న సమన్వయకర్త దువ్వాడ వాణి

కోటబొమ్మాళి : పేదల సంక్షేమమే ధ్యేయంగా సీఎం వైఎస్ జగన్‌మోహనరెడ్డి కృషి చేస్తున్నారని టెక్కలి వైఎస్సార్ సీపీ సమన్వయకర్త దువ్వాడ వాణి అన్నారు. శుక్రవారం కోటబొమ్మాళిలో గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి పథకాల లబ్ధిని వివరించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ అధ్యక్షుడు బాడాన మురళి, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ నూక సత్యరాజ్, మాజీ ఎంపీపీ ఎస్.రాఘవరావు, దువ్వాడ హైందవి, సర్పంచ్ కాల్ల సంజీవరావు, వైస్ సర్పంచ్ అనపాన బాలకృష్ణ, శేషగిరిరావు, తోట సింహాచలం, దండాసి సింహాచలం, రెడ్డి లక్ష్మణ, బొడ్డు వెంకటరమణ, సుంకరి జనార్దనరావు, బలగ సూర్యారావు, గూట్ల లక్ష్మణరావు, ఎంపీటీసీలు బొడ్డు చెంచులు, బొడ్డు అప్పన్న, జేసీఎస్ మండల ఇన్‌చార్జి గెడ్డవలస నాగభూషణరావు, సోషల్ మీడియా కన్వీనర్ సింగూరు నారాయణరావు, జేసీఎస్ కన్వీనర్లు రాంపాత్రుని శివారెడ్డి, అక్కురాడ సురేష్ పాల్గొన్నారు.

యూటీఎఫ్ కార్యవర్గం ఎన్నిక

కంచిలి: మండల యు.టి.ఎఫ్. నూతన కార్యవర్గ ఎన్నిక కంచిలి సీఐటీయూ భవనంలో శుక్రవారం నిర్వహించారు. గౌరవ అధ్యక్షునిగా త్రినాథసాహు, అధ్యక్షునిగా మురళీనాయక్, ప్రధాన కార్యదర్శిగా నల్లన రవి, సహాధ్యక్షులుగా కిల్లంశెట్టి అనురాధ, కోశాధికారిగా టి.త్రినాథ్, ఆడిట్ కమిటీ కన్వీనర్‌గా అమిత్‌గౌడ్, 9 మంది మండల కార్యదర్శులుగా, 11 మంది జిల్లా కౌన్సిలర్లను ఎన్నుకొన్నారు. కార్యక్రమంలో జిల్లా శాఖ సహాధ్యక్షుడు లండ బాబూరావు, జిల్లా కార్యదర్శి మురళీప్రకాష్, ఆడిట్ కమిటీ సభ్యుడు సుదర్శన్ బెహరా, ఎస్.వెంకటరావు, క్రాంతికుమార్, పురుషోత్తం రెడ్డి పాల్గొన్నారు. అనంతరం ఉత్తమ ఉపాధ్యాయునిగా నువాగడ ఐటీడీఏ పాఠశాల హెచ్‌ఎం దుర్గాప్రసాద్ పాఢిని సన్మానించారు.



దుర్గాప్రసాద్ పాఢిని సన్మానిస్తున్న దృశ్యం

ఖోఖో క్రీడాకారులకు ఆర్థిక సాయం

ఇచ్ఛాపురం: అండర్–14 జాతీయ స్థాయి ఖోఖో క్రీడలకు ఎన్నికైన స్థానిక క్రీడాకారిణులు సాడి తేజశ్రీ, గొర్లె భవాని, రెయ్యి సరస్వతిలకు పట్టణంలో ఊర్వశి బోటిక్ నిర్వాహకురాలు ఖుష్బురెడ్డి శుక్రవారం ఆర్థిక సాయం అందించారు. బెంగళూరు జరిగే క్రీడల్లో పాల్గొనేందుకు అవసరమయ్యే ఖర్చులు అందజేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి హెచ్‌ఎం గగనకుమారి, సిబ్బంది పాల్గొన్నారు.

విశాఖ-గుణ్‌పూర్ రైలుకు అదనపు కోచ్‌లు

టెక్కలి రూరల్: విశాఖపట్నం నుంచి గుణుపూర్ వెళ్లే స్పెషల్ ఎక్స్‌ప్రెస్‌కు అదనంగా ఏసీ బోగీ, స్లీపర్ క్లాస్ బోగీని ఏర్పాటు చేసినట్లు రైల్వే సిబ్బంది శుక్రవారం తెలిపారు. ఈ నెల 1 నుంచి 31వ తేదీ వరకు ప్రయాణికుల రద్దీని దృష్టిలో పెట్టుకుని 08522 నంబర్ గల విశాఖ-గుణుపూర్ స్పెషల్ ఎక్స్‌ప్రెస్ రైలుతో పాటు, 08521 గుణుపూర్-విశాఖ వైపు వెళ్లే స్పెషల్ ఎక్స్‌ప్రెస్‌లకు అదనపు కోచ్‌లు ఏర్పాటు చేసినట్లు వివరించారు.

రేపు విద్యుత్ సరఫరాలో అంతరాయం

సోంపేట: సోంపేట మేజర్ పంచాయతీ పరిధిలో విద్యుత్ లైన్ల మరమ్మతుల నేపథ్యంలో ఆదివారం ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని ఏఈ రామారావు ఒక ప్రకటనలో తెలిపారు. సోంపేట, బెంకిలి, జింకిభద్ర పంచాయతీల పరిధిలోని వినియోగదారులు సహకరించాలని కోరారు.

కుమార్తెకు తలకొరివి పెట్టిన తల్లి

నందిగాం: మండల కేంద్రమైన నందిగాంలో కుమార్తెకు తల్లి తలకొరివి పెట్టిన హృదయ విదారక ఘట్టం శుక్రవారం చోటుచేసుకుంది. నందిగాంకు చెందిన గున్న రాజేశ్వరి మోహనరావు దంపతులకు ఇద్దరు కుమార్తెలు. పెద్ద కుమార్తె శ్రావణి(30)కు పెద్దలవునిపల్లికి చెందిన చమళ్ల సుధీర్‌తో వివాహం చేశారు. వీరికి తొమ్మిదేళ్ల కుమార్తె ఉంది. కొన్నేళ్ళుగా గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతున్న శ్రావణి పరిస్థితి విషమించడంతో గురువారం రాత్రి మృతిచెందింది. శ్రావణి భర్త సుధీర్ బెంగళూరులో వలస కూలీగా పని చేయడం, తండ్రి మోహనరావు ఏడాది కిందటే మృతిచెందడంతో తల్లి సరస్వతి తలకొరివి పెట్టి దహనసంస్కారాలు పూర్తి చేశారు.



తలకొరివి పెడుతున్న సరస్వతి

సచివాలయాలకు సోలార్ రూఫ్‌టాప్

మందస: జిల్లాలోని 10 గ్రామ సచివాలయాలకు సోలార్ రూఫ్ టాప్ సిస్టం విద్యుత్ సౌకర్యం కలగనుంది. ఈ మేరకు కలెక్టర్, నెడ్‌క్యాప్ అనుమతులు జారీ చేశారు. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శ్రీకాకుళం రీజనల్ ఆధ్వర్యంలో ఒక్కో యూనిట్‌ను రూ.1,55,000 వెచ్చించి అమర్చుతున్నారు. మందస మండలంలో బుడారిసింగి, నర్సింగపురం, చీపి, బెల్లుపటియా, తాళ్లగురంటిలో ఏర్పాటు చేస్తున్నారు. బుడారిసింగిలో శుక్రవారం యూనిట్‌ను ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ సురేష్‌కుమార్ పాణిగ్రాహి, ఎంపీటీసీ సీర లోకనాథ్, నెడ్‌క్యాప్ ప్రాజెక్టు డైరెక్టర్ ఐ.వి.సుబ్రహమణ్యం, లీడ్ బ్యాంక్ మేనేజర్ ఎం.సూర్యకిరణ్, ఎస్.శ్రీనివాస్ (యూనియన్ బ్యాంక్, రీజనల్ ఆఫీస్), సచివాలయం కార్యదర్శి మురళీ పాల్గొన్నారు.



బుడారిసింగి సచివాలయంలో గ్రిడ్ కనెక్టడ్ సోలార్ రూఫ్ టాప్ అమర్చుతున్న దృశ్యం

ఉద్దానం ప్రజలకు వరం 'జల్‌జీవన్'

కవిటి : ఉద్దానాన్ని పట్టిపీడిస్తున్న కిడ్నీవ్యాధుల నివారణ లక్ష్యంగా ప్రభుత్వం చేపట్టిన పరిశుభ్రమైన మంచినీటి పథకం ఉద్దానానికి ఓ వరమని ఎమ్మెల్సీ నర్తు రామారావు అన్నారు. శుక్రవారం కవిటి పంచాయతీ జల్‌జీవన్ పథకంలో భాగంగా రూ.66 లక్షల వ్యయంతో చేపడుతున్న పనులకు ఎమ్మెల్సీ శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ కడియాల ప్రకాష్, సర్పంచ్ పూడి లక్ష్మణరావు, ఎంపీటీసీ పి.నీలాచలం, కోఆప్షన్ సభ్యుడు పి.చంద్రశేఖర్, పీఎం తిలక్, దుద్ది ధర్మారావు, పినింటి జయరావు పాల్గొన్నారు.



శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్సీ నర్తు రామారావు

మృతుని కుటుంబానికి గల్ఫ్ కార్మికుల సాయం

వజ్రపుకొత్తూరు: అమలపాడుకు చెందిన వడ్డి వెంకటరమణ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో అతని భార్య జ్యోత్స్నకు గల్ఫ్ కార్మిక సేవా సంఘం సభ్యులు రూ.10 వేలను శుక్రవారం అందజేశారు. కార్యక్రమంలో దున్న పెంటారావు, పి.భీమారావు, తామాడ వీరాస్వామి, మదనాల అబ్బాస్, జి.వెంకటరమణ, జి.లక్ష్మణరావు, చింత మురళి పాల్గొన్నారు.



సాయం అందిస్తున్న కార్మికులు

నాగభూషణరావుకు అవార్డు

వజ్రపుకొత్తూరు రూరల్: బెండి గ్రామానికి చెందిన లింక్ వర్కర్స్ స్కీం జిల్లా రిసోర్స్‌పర్సన్ హనుమంతు నాగభూషణరావు చేసిన సేవలకు గుర్తింపు లభించింది. ఎయిడ్స్ డే సందర్భంగా విజయవాడలో ఏపీ శాక్స్ ప్రాజెక్ట్ డైరెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ అవార్డు అందుకున్నారు.



అవార్డు అందుకుంటున్న నాగభూషణరావు

సంక్షేమ సారథి సీఎం జగన్

పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రిగా రావాలని వక్తలు పేర్కొన్నారు. ఇచ్ఛాపురం, పలాస, టెక్కలి నియోజకవర్గాల్లో సచివాలయాల పరిధిలో శుక్రవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ముందుగా సచివాలయాల వద్ద సంక్షేమ పథకాల బోర్డులను ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు ఆవిష్కరించారు. లబ్ధిదారుల వారీగా పథకాలను వివరించారు. అనంతరం పార్టీ జెండా ఆవిష్కరించారు.

– సాక్షి నెట్‌వర్క్



నందిగాం: కల్లాడలో ప్రచారం నిర్వహిస్తున్న కళింగ కార్పొరేషన్ చైర్మన్ పేరాడ తిలక్ తదితరులు



టెక్కలి: పాతనౌపడలో ప్రచార కిట్లు అందజేస్తున్న సర్పంచ్‌లు, నాయకులు



ఇచ్ఛాపురం రూరల్: కొళిగాంలో పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న సమన్వయకర్త పిరియా సాయిరాజ్



పలాస: మాకన్నపల్లిలో బోర్డు ఆవిష్కరిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు



కవిటి: కవిటి-2 సచివాలయంలో పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్సీ నర్తు రామారావు



కంచిలి: జలంత్రకోట సచివాలయం ముందు పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న వైఎస్సార్ సీపీ నేతలు



మందస: బుడారిసింగి సభలో మాట్లాడుతున్న ఎంపీపీ డొక్కరి దానయ్య



సోంపేట: గొల్లూరులో పథకాల బోర్డు ఆవిష్కరిస్తున్న ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాస్



సంతబొమ్మాళి: మర్రిపాడులో పార్టీ జెండా ఎగురవేస్తున్న నియోజకవర్గం సమన్వయకర్త దువ్వాడ వాణి



కోటబొమ్మాళి: శ్రీజగన్నాధపురంలో పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న జెడ్పీటీసీ దుబ్బ వెంకటరమణారావు



కాశీబుగ్గ: 13, 21 వార్డుల్లో నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడుతున్న శిష్టు గోపి, మున్సిపల్ నాయకులు



టెక్కలి: నరసింగపల్లిలో ఇంటింటా ప్రచారం చేస్తున్న మండల కన్వీనర్, జేసీఎస్ ఇన్‌చార్జి, నాయకులు



కోటబొమ్మాళి: జగన్నాథపురంలో మాట్లాడుతున్న సమన్వయకర్త దువ్వాడ వాణి

పంట కొనుగోలుకు సహకరించండి

కాశీబుగ్గ: వరికోతలు ప్రారంభమైనందున అమ్మకాలు చేసే రైతులకు అధికారులు సహకరించాలని పలాస ఆర్డీఓ భరత్ నాయక్ అన్నారు. శుక్రవారం ఆర్డీఓ కార్యాలయంలో పలాస నియోజకవర్గ రైస్ మిల్లర్స్, తహశీల్దార్లు, సీఎస్‌డీటీలతో సమావేశమై పలు అంశాలపై చర్చించారు. పారదర్శకంగా కొనుగోళ్లు జరగాలన్నారు.